# ఆంధ్రప్రదేశ్
# చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము

సమాచార పత్రిక - 2

అక్టోబర్ - 2009

- సంపాదకీయము
- ముఖ్యాంశాలు
- ప్రాజెక్ట్ సారాంశము
- సంస్థాగత అభివృద్ధి
- చెరువుల నిర్వహణా పద్ధతులు - అభివృద్ధి
- భాగస్వామ్య భూగర్భ జల యాజమాన్యం
- సివిల్ పనులు అమలుచేయుటకు సూచనలు
- వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయక సేవా కార్యక్రమము
- కార్పస్ నిధికి ఖచ్చితమైన ఆధారాలు
- భవిష్యత్ అంశాలు



రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకులు

ఆంధ్రప్రదేశ్ చెరువుల యాజమాన్య పథకం

నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

# సంపాదకీయము

నీటిని విచక్షణాయుతముగా వినియోగించు కొనవల సిన ఆవశ్యకత ప్రస్తుతము చాలా అవసరము.

ప్రపంచ బ్యాంకు మరియు భారత ప్రభుత్వము వారి ఆర్థిక సహకారముతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని 21 జిల్లాలలో 3000 చిన్న నీటి పారుదల చెరువులను "ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము" క్రింద పునరుద్ధరణ చేయుటకు ప్రతిపాదించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము యొక్క ప్రాథమిక హక్కుదారులైన నీటి వినియోగదారుల సంఘాలు (WUA) ను పథకము యొక్క ప్రణాళిక దశ నుండి పూర్తి అయ్యేవరకు వివిధ స్థాయిలలో పాల్గొనుటకు పూర్తి స్థాయిలో బలోపేతము చేయడం జరిగింది. నీటి వినియోగదారుల సంఘాలు అందులోని సభ్యులు పథకము వైపు దృష్టి పెట్టడానికి అవసరమైన కొన్ని పనులను చేపట్టి కాంట్రాక్టర్ల ద్వారా చేపట్టబడిన పనుల నాణ్యతను పర్యవేక్షిస్తాయి. పనులు పూర్తియైన తరువాత చెరువు యొక్క నిర్వహణ మరియు యాజమాన్య బాధ్యతలను నీటి వినియోగదారుల సంఘాలు చేపట్టవలసి వుంటుంది.

చెరువు నిర్వహణ మరియు యాజమాన్య బాధ్యతలను చేపట్టిన తరువాత అవసరమయ్యే నిధుల కొరకు నీటి వినియోగదారుల సంఘాలు కార్పస్ నిధిని ఏర్పాటు చేసుకొన్నాయి.

ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము ద్వారా పొందిన విశేష అనుభవము, రాష్ట్రంలోని ఇతర చిన్న నీటి పారుదల చెరువులను ఆధునీకరించుటకు ఎంతగానో దోహదపడుతుంది. ఈ అనుభవము భారత ప్రభుత్వ నిధులతో ఇతర చిన్న నీటి పారుదల చెరువుల మరమ్మత్తు, పునర్నిర్మాణము మరియు పునరావాసము (RRR) చేపట్టుటకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

ప్రస్తుత సమాచార పత్రిక ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము మొదటి మూడు సంవత్సరాలలో విజయవంతముగా అమలు చేయబడిన అనేక కార్యక్రమాలను మన ముందుంచుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అనేక కొత్త కొత్త విషయాలను తెలుసుకోవడం జరుగుతున్నది.

భవిష్యత్తులో వచ్చు సమాచార పత్రికలలో ప్రాథమిక మరియు ద్వితీయ భాగస్వాములతో ఈ విషయాలను పంచుకోవడం జరుగుతుంది.

# ప్రాజెక్ట్ ముఖ్యాంశాలు

- చెరువుల సక్రమ నిర్వహణకు అవసరమైన కార్పస్ నిధులను అభివృద్ధి పరచుటకు, 2009 సంవత్సరము ఆగస్టు నెలలో సపోర్ట్ ఆర్గనైజేషన్స్‌తో ఐదు పర్యాయాలు సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సంబంధించిన మినిట్స్ ప్రచురించడం జరిగింది. దీనిని ప్రాజెక్ట్ వెబ్‌సైట్‌లో కూడా చూడవచ్చు.
- వ్యవసాయ విస్తరణ కార్యక్రమములను విస్తృతముగా చేపట్టుటకు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యములో నడుపబడుచున్న ఆరు కృషి విజ్ఞాన కేంద్రాలను ప్రాజెక్టుకు సహకరించుటకు తీసుకోవడం జరిగింది.
- శిక్షకులకు శిక్షణ కార్యక్రమములను 21 జిల్లాలలో చేపట్టుటకు 3 ప్రత్యేక శిక్షణా సంస్థలను సంప్రదించడం జరిగింది. ఇక్కడ శిక్షణ పొందినవారు జిల్లాలలోని నీటి వినియోగదారుల సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారు.
- ఇంజనీరింగ్ సిబ్బంది మరియు సపోర్ట్ ఆర్గనైజేషన్ సిబ్బందితో 21 జిల్లాలలో సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగింది.
- పి.ఎమ్.యు నుంచి నియమించబడిన టీమ్‌లు క్షేత్ర సందర్శన చేపట్టి ప్రాజెక్టు యొక్క పురోగతిని సమీక్షించడం జరుగుతున్నది.
- కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా సపోర్ట్ ఆర్గనైజేషన్ సిబ్బందికి వ్యవసాయాధారిత జీవనోపాధుల సహాయక సేవా కార్యక్రమాలపై అదనపు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి.



# ప్రాజెక్ట్ సారాంశము

## అంశాలు

### సంస్థాగత అభివృద్ధి

పాజెక్టులోని సహాయక సంస్థలు : 256
సహాయక సంస్థలకు కేటాయించబడిన చెరువులు : 1980
తయారు చేయబడిన చెరువు అభివృద్ధి మరియు యాజమాన్య ప్రణాళికలు : 1008
శిక్షణ పొందిన నీటి వినియోగదారుల సంఘము యాజమాన్య కమిటీ సభ్యులు : 20,837
శిక్షణ పొందిన నీటి వినియోగదారుల సంఘము ఉపసంఘాల సభ్యులు : 19,809
శిక్షణ పొందిన పారావర్కర్లు : 3,036

### చిన్న నీటిపారుదల చెరువుల అభివృద్ధి

పరిపాలన మంజూరీలు : 1,666
సాంకేతిక మంజూరీలు : 1,535
ప్రారంభించబడిన నీటి వినియోగదారుల సంఘము పనులు : 1,504
ప్రారంభించబడిన టెండరు పనులు : 665
75-100 శాతము పనులు పూర్తి అయిన చెరువులు : 158
50-74 శాతము పనులు పూర్తి అయిన చెరువులు : 125
25-49 శాతము పనులు పూర్తి అయిన చెరువులు : 127
01-24 శాతము పనులు పూర్తి అయిన చెరువులు : 255

### భాగస్వామ్య భూగర్భ జల యాజమాన్యము

ఎంపిక చేయబడిన చెరువులు : 312
ఏర్పాటు చేయబడిన పిజియమ్ గ్రూపులు : 1,131
పి.జి.యమ్ గ్రూపులోని సభ్యులు (పురుషులు ) : 10,270
పి.జి.యమ్ గ్రూపులోని సభ్యులు (మహిళలు) : 9,827
పి.జి.యమ్‌లో శిక్షణ పొందిన రైతులు : 1,125
పి.జి.యమ్‌లో సమాచారము సేకరిస్తున్న వాలంటీర్లు : 285

### వ్యవసాయాధారిత జీవనోపాదుల సహాయ సేవా కార్యక్రమాలు

ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేయబడిన చెరువులు : 795
ఏర్పాటు చేసిన కిసాన్ మేళాలు : 312
ఏర్పాటు చేయబడిన సి.ఐ.జి.లు : 1,833
చేపపిల్లలు వదిలిన చెరువులు ; 105
శిక్షణ పొందిన గోపాల మిత్రులు : 163

## జిల్లాల వారి పురోగతి

| క్ర సం. | జిల్లా | సపోర్ట్ ఆర్గనైజేషన్ లకు అప్పగించిన చెరువులు | ప్రారంభించబడిన పనులు | కార్పస్ నిధి | |
|---|---|---|---|---|---|
| | | | | చెరువులు | రూ॥ లక్షలలో |
| 1 | అదిలాబాద్ | 57 | 35 | 44 | 4.69 |
| 2 | అనంతపూర్ | 142 | 141 | 136 | 8.45 |
| 3 | చిత్తూరు | 167 | 103 | 127 | 6.83 |
| 4 | కడప | 63 | 60 | 23 | 0.90 |
| 5 | తూర్పుగోదావరి | 20 | 0 | 0 | 0 |
| 6 | కరీమ్‌నగర్ | 67 | 66 | 52 | 27.05 |
| 7 | ఖమ్మం | 104 | 102 | 89 | 4.95 |
| 8 | కృష్ణా | 52 | 47 | 51 | 24.16 |
| 9 | కర్నూలు | 44 | 44 | 43 | 9.17 |
| 10 | మహబూబ్‌నగర్ | 277 | 270 | 260 | 26.33 |
| 11 | మెదక్ | 177 | 164 | 173 | 33.51 |
| 12 | నల్గొండ | 136 | 9 | 68 | 8.28 |
| 13 | నెల్లూరు | 124 | 124 | 121 | 28.60 |
| 14 | నిజామాబాద్ | 46 | 27 | 43 | 10.54 |
| 15 | ప్రకాశం | 39 | 25 | 34 | 9.53 |
| 16 | రంగారెడ్డి | 41 | 30 | 38 | 9.58 |
| 17 | శ్రీకాకుళం | 88 | 37 | 28 | 14.53 |
| 18 | విశాఖపట్నం | 92 | 54 | 59 | 8.94 |
| 19 | విజయనగరం | 127 | 56 | 67 | 15.53 |
| 20 | వరంగల్ | 117 | 110 | 114 | 22.43 |
| 21 | పశ్చిమగోదావరి | 0 | 0 | 0 | 0 |
| | **మొత్తము** | **1980** | **1504** | **1570** | **273.98** |






# సంస్థాగత అభివృద్ధి

## ప్రజల భాగస్వామ్యంతో చెరువు పనులలో పెరిగిన నాణ్యత



విజయనగరం జిల్లా తెర్లాం మండలం గదబవలస గ్రామంలోని గామెలవాని చెరువు కింద 85 మంది రైతులకు చెందిన 60 హెక్టార్ల ఆయకట్టు వున్నది. అయితే 45 హెక్టార్ల ఆయకట్టుకు మాత్రమే నీరు అంది మిగతా 15 హెక్టార్ల భూమికి సాగునీరు అందేది కాదు. 2003 సంవత్సరంలో నీటి వినియోగదారుల సంఘము ఏర్పాటు చేయబడింది. ఛైర్మన్ మరియు సభ్యులు అందరూ పోటీ లేకుండా ఎంపిక చేయబడ్డారు. ఇప్పటి వరకు రెండు పర్యాయాలు మాత్రమే నీటి వినియోగదారుల సంఘం సభ్యులు ఎంపిక కాబడ్డారు.

ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము క్రింద పునరుద్ధరణ పనులు చేపట్టుటకు ఈ చెరువు ఎంపిక చేయబడిన తరువాత, జిల్లా ప్రాజెక్టు యూనిట్ మరియు బాపూజీ మహిళా ఆర్గనైజేషన్ (SO) చైతన్య కార్యక్రమములను ఏర్పాటుచేసి 4 సబ్‌కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ముగ్గురు రైతులను పారావర్కర్‌లుగా నియమించుకోవడం జరిగింది. సబ్‌కమిటీలకు మరియు పారావర్కర్‌లకు వారి విధులు, బాధ్యతలు, నిధుల సక్రమ వినియోగము మరియు కార్యక్రమాల అమలు విషయాలపై శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

బాపూజీ మహిళా ఆర్గనైజేషన్ వారి సహకారంతో నీటి వినియోగదారుల సంఘము 16,17,800 రూపాయల అంచనా వ్యయంతో చెరువు అభివృద్ధి మరియు యాజమాన్య ప్రణాళిక (TIMP) తయారు చేయడం జరిగింది. అందులో 13,82,700 రూపాయల టెండర్ పనులు మిగిలిన 2,35,100 రూపాయలు నీటి వినియోగదారుల సంఘము పనులు.

నీటి వినియోగదారుల సంఘము ఉప సంఘాల సభ్యులు టీములుగా ఏర్పడి ఒక్కొక్క టీము ఒక్కొక్క పనిని పర్యవేక్షించడం జరిగింది. ఉదా : (i) ఫీడర్ ఛానల్ (ii) సర్‌ప్లస్ వీయర్ (iii) మినీ చెక్‌డ్యాం (iv) కట్టను పటిష్టపరచడం. దీనితో అన్ని పనులు పూర్తి నాణ్యతతో చేపట్టడం జరిగింది. ఆ పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో ఆ పనులను పూర్తి చేయడం జరిగింది. నీటి వినియోగదారుల సంఘము యొక్క టాస్క్ టీముల పర్యవేక్షణ వలన అందరు కాంట్రాక్టర్లు వాటిని పూర్తి నాణ్యతతో చేపట్టడం జరిగింది.

చెరువు పునరుద్ధరణ కార్యక్రమాలు పూర్తి అయిన తరువాత చెరువుయొక్క నీటి నిలువ సామర్థ్యం పెరిగి మొత్తం ఆయకట్టుకు సాగునీరు అందుచున్నది. రైతులు మాట్లాడుతూ మొట్టమొదటి సారి చెరువుకింద ఉన్న మొత్తము ఆయకట్టుకు రబీపంటకు నీరు అందిందని సంతోషం వ్యక్తపరిచారు.

## చెరువుల యాజమాన్యం - నీటి వినియోగదారుల సంఘము మరియు ఉపసంఘాలు

వరంగల్ జిల్లా, భూపాలపల్లి మండలం, నేరేడుపల్లి గ్రామంలోని ధనసముద్రం చెరువు కాకతీయుల కాలంలో నిర్మించబడినది. ఆయకట్టుదారులలో ఐక్యత లేకపోవడం వలన ఈ చెరువు సక్రమంగా నిర్వహించబడలేదు. సాంప్రదాయ నిర్వహణ పద్ధతులు పూర్తిగా మరుగున పడిపోవడం జరిగింది. నీటి వినియోగదారుల సంఘము ఏర్పాటు చేయబడినప్పటికి దాని ఆవశ్యకత రైతులకు తెలియదు.

ఈ చెరువు ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము క్రింద పునరుద్ధరణకు మార్చి 2008లో ఎంపిక చేయబడిన తరువాత మాత్రమే రైతులకు నీటి వినియోగదారుల సంఘము మరియు దాని ఉపసంఘాల గురించి తెలిసింది.

జిల్లా ప్రాజెక్టు యూనిట్ (DPU) మరియు సపోర్ట్ ఆర్గనైజేషన్ (లార్డ్) అనేక విడతలుగా సమావేశాలను, శిక్షణలను ఏర్పాటు చేసి నీటి వినియోగదారుల సంఘాన్ని బలోపేతం చేసి ఉప కమిటీల ప్రాముఖ్యత మరియు విధులను, బాధ్యతలను తెలియజేయడం జరిగింది. తర్వాత నాలుగు ఉపకమిటీలు ఏర్పాటు చేయబడినవి. అవి (i) పనుల కమిటి (ii) ఆర్థిక కమిటీ (iii) నీటి యాజమాన్య కమిటీ (iv) శిక్షణ మరియు పర్యవేక్షణ కమిటి.

చెరువు మేనేజ్‌మెంట్ నెలవారి సమావేశాలలో ఉప సంఘాల సభ్యులు పాల్గొనడం జరుగుచున్నది. ఉప కమిటీల సభ్యులు చెరువుకు సంబంధించిన అన్ని పునరుద్ధరణ పనులను పర్యవేక్షిస్తున్నారు.

పనులకు సంబంధించిన ఉపసంఘము చెరువు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యతను పెంపొందించుటకు కృషి చేయుచున్నది. ఈ కమిటీ పనుల నాణ్యతను ధృవీకరిస్తున్నది. పనుల యొక్క నాణ్యత గురించి నీటి వినియోగదారుల సంఘము సంతృప్తి చెంది తీర్మానము ద్వారా డి.పి.డి గారికి తెలియజేసిన తరువాత మాత్రమే కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయబడతాయి.



అదే విధముగా ఆర్థిక కమిటి ఎప్పటికప్పుడు చెరువు పునరుద్ధరణ పనులకు సంబంధించిన జమలు మరియు ఖర్చుల గురించి చర్చించడం జరుగుతుంది. నీటి యాజమాన్య కమిటి నీరు వృధా కాకుండా చెరువు చివరలోని ఆయకట్టుకు కూడా నీరు అందే విధంగా కృషి చేస్తున్నది. శిక్షణ మరియు పర్యవేక్షణ కమిటి శిక్షణలు అవసరమైన సమయాలలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయుచున్నది.

ధనసముద్రము చెరువు నీటి వినియోగదారుల సంఘము మరియు ఉపసంఘాలు సక్రమముగా తమ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలుస్తున్నవి.

# చెరువు వ్యవస్థ అభివృద్ధి

## చెరువు మరమ్మత్తు ద్వారా పెరిగిన ఆయకట్టు

మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం జీడిపల్లి గ్రామంలోని పెద్దచెరువు నిజామ్ ప్రభువుల పాలన కాలములో నిర్మించబడినది. దీని చుట్టుప్రక్కల గ్రామములలో అనేక చిన్న చిన్న చెరువులు వున్నందువలన దీనిని పెద్ద చెరువు అంటున్నారు. గ్రామంలో 800 కుటుంబాలు నివశిస్తున్నాయి. అందులో 145 కుటుంబాలు చెరువు క్రింద ఆయకట్టుదారులు. చెరువు ఆయకట్టు 46 హెక్టార్లు.

చెరువుకట్ట పూర్తిగా ముళ్ళ పొదలతో నిండిపోయి చాలా సన్నగా వుండేది. ఎద్దులబండ్లు మరియు ట్రాక్టర్లు కట్టపైనుండి పోవడానికి వీలుపడేది కాదు. వారి వ్యవసాయ ఉత్పత్తులను ఇంటికి తీసుకెళ్ళుటలో మరియు పొలానికి అవసరమైన ఎరువుల రవాణా చేయడం చాలా కష్టంగా వుండేది. చెరువు తూము మరియు మొరవ (అలుగు) చాలా సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోలేదు.



పెద్ద చెరువుకు మరమ్మత్తులు చేపట్టి పునరుద్ధరింప చేయుటకు ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము క్రింద జనవరి 2008లో ఎంపిక చేసి నవజ్యోతి (SO) కు సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టుటకు కేటాయించడం జరిగింది. సపోర్ట్ ఆర్గనైజేషన్ వారు మీటింగులు మరియు శిక్షణా కార్యక్రమాల ద్వారా ప్రజలలో



ప్రాజెక్టు కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. నీటి వినియోగదారుల సంఘము, డి.పి.యు మరియు ఎస్.ఓ సహకారముతో చెరువు అభివృద్ధి మరియు యాజమాన్య ప్రణాళిక (TIMP)ను తయారు చేసుకొన్నారు.

ముళ్ళపొదల తొలగింపు, చెరువు కట్టను పటిష్టపరచడం, తూము మరియు అలుగుకు మరమ్మత్తులు చేయవలెనని నిర్ణయించి 11.08 లక్షల రూపాయలతో ప్రణాళికను రూపొందించారు. ఇందులో 4.70



లక్షలు నీటివినియోగదారుల సంఘము ద్వారా మిగిలిన 6.38 లక్షల రూపాయలను టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లతో చేయవలెనని నిర్ణయించారు.

నీటి వినియోగదారుల సంఘము సభ్యులు చెరువు కట్టపైనున్న ముళ్ళపొదలను తొలగించి కట్టను పటిష్టపరచడం జరిగింది. చెరువు తూముకు మరమ్మత్తులు చేపట్టి నీటి వృధా అరికట్టుటకు ఒక 'కట్ త్రోట్ ఫ్లూమ్' నిర్మించడం జరిగింది. అలుగుకు మరమ్మత్తులు చేపట్టి పటిష్టపరచడం జరిగింది.

చెరువుకు చేపట్టిన మరమ్మత్తులు, విడుదలైన నిధుల వివరాలను అందరికి అందుబాటులో వుంచుటకు "సామాజిక తనిఖీ" బోర్డులో పొందుపరచడం జరిగింది. చెరువుకు చేపట్టిన మరమ్మత్తుల వలన కలిగిన లాభాల గురించి నీటి వినియోగదారుల సంఘము ప్రెసిడెంటు క్రింది విధంగా తెలియజేశారు.

"చెరువు కట్టమీద నుండి వారి పొలాలకు ట్రాక్టర్లు మరియు ఎద్దుల బండ్లను తీసుకెళుతున్నారు. తూము మరియు అలుగుకు చేపట్టిన మరమ్మత్తుల వలన చెరువులో నీటి నిలువ సామర్థ్యము పెరిగింది. కట్ త్రోట్ ఫ్లూమ్ నిర్మించుకున్నందువలన అదనముగా 12 హెక్టార్ల ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పించుకోగలమన్న నమ్మకము పెరిగింది. నీటిని వృధా చేయకుండా సమర్థవంతంగా వినియోగించుకొనుట కొరకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం చాలా ఉపయోగకరముగా వున్నదని రైతులందరూ సంతోషము వ్యక్తపరుస్తున్నారు."

# భాగస్వామ్య భూగర్భ జల యాజమాన్యము

## భూగర్భం గురించి మనకు ఇప్పుడే తెలుస్తున్నది

ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకములో భాగంగా అమలు చేయబడుతున్న "భాగస్వామ్య భూగర్భ జల యాజమాన్యం" కార్యక్రమము క్రింద ఏర్పాటు చేసిన ఒకరోజు వర్క్‌షాపునకు, మహబూబ్‌నగర్ జిల్లా, గోపాల్‌పేట మండలం, రేవల్లి గ్రామానికి చెందిన దాదాపు 30 మంది సభ్యులు హాజరు కావడం జరిగింది.



భాగస్వామ్య భూగర్భ జల యాజమాన్యము ద్వారా 5 రకాల కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. అవి:

(1) హక్కుదారులకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం

(2) భాగస్వామ్య నీటి యాజమాన్యము

(3) వాటర్ ఆడిట్

(4) పంటలు, నీటి ప్రణాళిక

(5) పంటల ప్రణాళిక మరియు ఆచరణ

ఈ వర్క్‌షాపులో పాల్గొన్న రైతులు వర్షపాతము మరియు బోరుబావుల లోని నీటి వినియోగానికి సంబంధించిన వివరాలను ప్రాథమిక మరియు ద్వితీయ ఆధారాలనుండి సేకరించడం జరిగింది.

భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్‌లు మరియు పి.హెచ్.ఎమ్ వాలంటీర్ల పర్యవేక్షణలో ఊర చెరువు ప్రభావిత ప్రాంతానికి సంబంధించి ఈ క్రింది అంచనాలను తయారు చేయడం జరిగింది.

లభ్యమవుతున్న మొత్తము నీరు : 92.68 హెక్టామీటర్లు (భూమిలోపల మరియు భూమిపైన)

మొత్తము ఖర్చు అయ్యే నీరు : 143.70 హెక్టామీటర్లు

అంచనా వేయబడిన మిగులు నీరు : –51.02 హెక్టామీటర్లు

గ్రామములో భూమిలోనికి జమ అయ్యే నీటికి వారు వివిధ అవసరాలకు ఉపయోగించే నీటికి మధ్య వున్న వ్యత్యాసము చాలా ఎక్కువగా వుండడంతో సాధారణంగా వారి చర్చ వారు పండించేపంటలు వాటికి అవసరమయ్యే నీటి వివరాలలోనికి వెళ్ళింది. అదే విధంగా 8 మంది రైతులు వారి యొక్క బోరు బావులలోని నీటిని పక్కనున్న రైతులకు పైపు లైను ద్వారా ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది. ఇందుకోసం ఒక ప్రణాళికను తయారుచేసి ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకం అధికారులకు సమర్పించవలెనని నిర్ణయించుకున్నారు. అదేవిధంగా పరిమితంగా లభ్యమవుతున్న నీటి వనరులను బిందు మరియు తుంపర సేద్యము ద్వారా సక్రమముగా వినియోగించుకొనవలెనని తీర్మానించుకొన్నారు.

శ్రీ లక్ష్మీపతి పి.హెచ్.ఎమ్ వాలంటీరు మరియు శ్రీమతి రేవతమ్మ బోరునీటి వినియోగదారు మొత్తము ప్రక్రియను దాని ఉపయోగాలను వివరించడం జరిగింది. నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎమ్. సురేంద్రరెడ్డి ఈ వర్కుషాపుపై తన అభిప్రాయాలను ఈ క్రింది విధంగా తెలియజేశారు.

"మేము మా గ్రామములో లభ్యమయ్యే నీటి వనరుల వివరాలు తెలుసుకోగలుగుతున్నాము. ఇది మాకెంతో ఆశ్చర్యకరంగా వున్నది. ఇది మా గ్రామ నీటి వనరుల పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకొనుటకు ఎంతో సహాయపడుతున్నది. గత పది సంవత్సరాలలో మొదటిసారిగా గత వారంలో కురిసిన వర్షాలకు ఊర చెరువు నిండింది. ఇది చాలా అరుదుగా జరిగిన సంఘటన. చెరువులో లభ్యమయ్యే నీటితో వీలుపడే




పంటలను వేసుకొనుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకొంటున్నాము. రాబోవు సంవత్సరాలలో ఈ వర్కుషాపును ఒకటి లేదా రెండు పర్యాయాలు ఏర్పాటు చేసినట్లయితే వారు సక్రమముగా నీటిని వినియోగించుకొనుటకు వీలు పడుతుంది.

ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము మరియు సపోర్ట్ ఆర్గనైజేషన్ (SO) దీనిని ఏర్పాటు చేయుటకు సహకరిస్తారని నమ్ముచున్నాము"

8వ తరగతి చదువుతున్న రాజు అనే ప్రక్క గ్రామము విద్యార్థి స్వచ్ఛందంగా ఈ వర్కుషాపులో పాల్గొని, దీనిని వారి గ్రామంలో కూడా వీలైనంత త్వరలో ఏర్పాటు చేయాలని కోరాడు.

## సివిల్ పనులు అమలు చేయుటకు కొన్ని సూచనలు

**పనులు :** 1.అన్ని పనులు మంజూరు చేయించుకోవాలి. నీటి వినియోగదారుల సంఘము యొక్క పనులు ఉపసంఘములో టెండరు పనులను మరియు నీటి వినియోగదారుల సంఘము పనులను నిర్ణయించాలి.

2. నీటి వినియోగదారుల సంఘమునకు మరియు కాంట్రాక్టర్లకు చేయవలసిన చెల్లింపులకు ఆర్థిక ఉపసంఘము అనుమతి తీసుకోవాలి.

**నాణ్యత ప్రమాణాలు :** 1. నీటి వినియోగదారుల సంఘము యొక్క పనుల ఉపసంఘముతో కలిసి క్వాలిటీ కంట్రోలు ఇంజనీర్లు పనుల నాణ్యతను పరిశీలించాలి. 2. పనుల నాణ్యతను బయటి సంస్థల ద్వారా కూడా పరిశీలించాలి. 3. సిమెంటు పనులు పూర్తి అయిన తరువాత ఏవైనా గ్యాప్స్ వున్నాయో లేదో నిర్ధారించుటకు దానిని సుత్తితో కొట్టి పరిశీలించాలి. 4. నీటి వినియోగదారుల సంఘము యొక్క పనుల ఉపసంఘము పనుల నాణ్యతపై సంతృప్తిని వ్యక్తపరచాలి.

**సివిల్ పనుల పర్యవేక్షణ :** 1. సివిల్ పనులు జరుగుచున్నప్పుడు వాటిని ఫీల్డ్ సిబ్బంది సహాయ సంస్థ (SO) సిబ్బంది మరియు నీటి వినియోగదారుల సంఘము సభ్యులు పర్యవేక్షించాలి.

**చెరువులలోని ముళ్ళ పొదల తొలగింపు :** చెరువు కట్టపైన, వాలుపైన వున్న చిన్న ముళ్ళ కంపలు, పొదలు తొలగించి, వేర్లతో సహా తీసివేయాలి.

**చెరువు కట్టకు మరమ్మత్తులు :** వీలైనంతవరకు చెరువు కట్టకు మొరం మట్టి వేయాలి. కొత్తగా ఒక లేయర్ మట్టి వేయడానికి ముందు పాత కట్టకు బెంచింగ్ చేయాలి. 20 సెం.మీ నుండి 22.50 సెం.మీ మందముతో వరుసలు వరుసలుగా మట్టి వేయాలి మరియు 8 నుండి 12 టన్నుల రోలర్‌తో ప్రతి వరుస కన్సాలిడేషన్ చేయాలి లేదా వైబ్రేటర్ ప్లేట్ కాంపాక్టర్‌తో 98 శాతం ప్రాక్టర్ డెన్సిటీ వుండే విధంగా చూడాలి. కట్టను బలోపేతం చేయడానికి కావలసిన మట్టిని టాంకు బెడ్‌లో కట్ట ఎత్తుకు పది వంతుల దూరంలో తీయవలెను.

**రివిట్‌మెంట్ మరియు ఆప్రాన్‌కు మరమ్మత్తులు :** 1. వాలును మొరము మట్టితో నింపి 3 కేజీల ఇనుప రామర్‌తో దమ్మిచ్చి చేయాలి.

2. రివిట్‌మెంట్ / ఆప్రాన్ మందము 0.30 సెం.మీ నుండి 0.45 సెం.మీ వరకూ వుండాలి.

3. చెరవు కట్టకు ఉన్నటువంటి రివిట్‌మెంటును మార్చకూడదు. రివిట్‌మెంట్ లేని ప్రాంతాలు మాత్రమే తీసుకోవాలి.

**షట్టర్‌లు, స్క్రూగేరింగ్ ఏర్పాట్లు, ప్లగ్ మరియు ప్లగ్‌రాడ్‌లకు మరమ్మత్తులు :**

1. పనిచేయని షట్టర్‌లు, రాడ్‌లను మార్చవలెను.

2. స్క్రూ గేరింగ్ సిస్టమ్‌కు మరియు షట్టర్‌లకు క్లీనింగ్, ఆయిలింగ్ మరియు గ్రీసింగ్ చేయవలెను.

# వ్యవసాయాధారిత జీవనోపాదుల సహాయక సేవా కార్యక్రమాలు

## ఉత్తమరైతు ప్రశంసా పత్రము



పోటుగంటి వెంకట్రామిరెడ్డి మెదక్‌జిల్లా, సిద్దిపేట మండలం ఎన్‌సాన్‌పల్లి గ్రామంలోని ఊరచెరువు ఆయకట్టు దారుడు. ఇతను ఆంధ్రప్రదేశ్ భాగస్వామ్య చెరువుల యాజమాన్య పథకము ద్వారా ఏర్పాటు చేయబడిన శిక్షణా కార్యక్రమాలు మరియు చైతన్య కార్యక్రమములలో పాల్గొని ఉత్తేజితుడై తన పొలంలో వరికి బదులుగా కూరగాయలు సాగు చేపట్టుటకు నిర్ణయించుకున్నాడు. రసాయినిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులు ముఖ్యముగా పశువుల పేడ, వేపనూనె చల్లడం ద్వారా కూరగాయల సాగు చేపట్టి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని పొందగలిగాడు. రైతు మాటలలోనే...

అర్ధ హెక్టారు విస్తీర్ణంలో కూరగాయల సాగు చేపట్టి రూ. 52,000/- (యాభై రెండు వేల రూపాయలు) ఆదాయం పొందాను. ఇందుకు కేవలం రూ. 8,000/- (ఎనిమిది వేల రూపాయలు) మాత్రమే ఖర్చు చేశాను. దీనితో నాకు ప్రభుత్వం రూ. 5000/- బహుమతిని, ప్రశంసా పత్రాన్ని ఇచ్చి సత్కరించింది. ఇది నాకెంతో సంతోషాన్నిచ్చింది.

నీటి వినియోగదారుల సంఘాలను బలోపేతం చేసి చెరువుల యొక్క నిర్వహణ మరియు యాజమాన్య బాధ్యతలను చేపట్టి, నీటిని విచక్షణాయుతంగా వినియోగించి ఉత్పాదకత పెంపుదల సాధించుటకు ఆంధ్రప్రదేశ్ భాగస్వామ్య చెరువుల యాజమాన్య పథకం యొక్క లక్ష్యాలను మరియు పద్ధతులను బలపరచవలసిన ఆవశ్యకతను ఇటీవల జరిగిన రెండు సంఘటనలు తెలియజేస్తున్నాయి.

ఇటీవల వరదలు సంభవించినప్పుడు ముందు చూపు ఉన్న కొద్దిమంది నీటి వినియోగదారుల సంఘము సభ్యులు నది గట్టు తెగి గండ్లు పడకుండా కాపాడుకోగలిగారు. ఇందుకు నీటి వినియోగదారుల సంఘాలు వారి వద్ద వున్న ప్రభుత్వ నిధులను సక్రమముగా వినియోగించి గట్లు బలోపేతం చేసుకోవడం జరిగింది.

కొంతమంది రైతులు దాదాపు 5 రోజులు నది గట్టుపైన కూర్చుని, సిమెంటు మరియు ఇసుకను తీసుకెళ్ళి గట్టును బలోపేతం చేసి గండి పడకుండా కాపాడుకోగలిగారు. వారికి నా ధన్యవాదాలు.

**శ్రీ ఎస్.పి. టక్కర్,** ముఖ్య కార్యదర్శి, నీటిపారుదల శాఖ మరియు రాష్ట్ర ప్రాజెక్టు కో ఆర్డినేటర్, APCBTMP



**నీటి వినియోగదారుల సంఘాల బలోపేతము మరియు ఉపసంహరణ పద్ధతులపై సహాయక సంస్థలు (SO) తో కమిషనరు గారిచే ఏర్పాటు చేయబడిన పురోగతి సమీక్ష**

## కార్పస్ నిధికి ముఖ్యమైన ఆధారాలు

- సభ్యత్వ రుసుము
- వినియోగదారుల సంఘాల నుండి ఫీజు వసూలు
- స్వయం సహాయక సంఘాలు / సూక్ష్మ ఆర్థిక సంస్థల మాదిరి కార్పస్ నిధిని వినియోగించుకోవడం
- చెరువు శిఖములో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం
- నీటి వినియోగదారుల సంఘాలు నీటి పన్నును వసూలు చేయడం
- నీటి వినియోగదారుల సంఘాల సభ్యులు ఉత్పత్తి చేసిన పంటలకు సామూహిక మార్కెట్ సౌకర్యం కల్పించుట ద్వారా వచ్చే ఆదాయం
- నీటి వినియోగదారుల సంఘాలకు ఎంట్రీ పాయింట్ కార్యక్రమాల క్రింద కేటాయించిన చెరువు పునరుద్ధరణ పనులకు శ్రమదానము, స్థానిక వనరులను ఎద్దులబండ్లు, ట్రాక్టర్లద్వారా రవాణా చేసి ఆదాయం పొందడం.
- నీటి వినియోగదారుల సంఘాలకు కేటాయించిన పనుల నుండి కొంత పొదుపును పెంచుకోవడం
- కట్టిన నీటి పన్నును వెనుకకు తెప్పించుకోవడం
- చెరువు శిఖములోని చెట్లనుండి ఆదాయం పొందడం
- చేపల పెంపకం ద్వారా ఆదాయం పొందడం
- చెరువు మట్టిని తోలుకొనుటకు రైతులనుండి సీనరేజి ఛార్జీలు వసూలు చేయడం
- విరాళాలు సేకరించడం
- నీటి వినియోగదారుల సంఘము CIG కార్యక్రమాల ద్వారా లభించిన ఆదాయము
- రిసోర్సు ఫీజు

### భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలు

- 2009 నవంబరు నెలలో 5వ ప్రపంచ బ్యాంకు మిషన్ సందర్శన
- నీటి వినియోగదారుల సంఘము స్థాయిలో పంట నీటి ప్రణాళికపై వర్క్‌షాపులు ఏర్పాటు (చెరువునీరు మరియు భూగర్భ జలంతో కలిపి)

### సమాచారము మరియు ఫిర్యాదుల కొరకు

**టోల్‌ఫ్రీ నెంబరు : 1800-425-0554కు ఉదయం 10-00గం.ల నుండి సాయంత్రం 6-00గం.ల మధ్య సంప్రదించగలరు.**


**రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకులు**

**ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకం**

నీటి పారుదల మరియు అయకట్టు అభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,

ఎ.పి.ఎస్.ఐ.డి.సి భవనము, మొదటి అంతస్తు, వీధి నెం.13, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034

Website: www.apmitanks.in Email: pmu@apmitanks.in